ఆకాశవాణి హైదరాబాద్ కేంద్ర

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ. 09.07.2026 సమయం. 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చడమే ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు.
2. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో దేశీయ ఆరోగ్య రంగం విప్లవాత్మక పురోగతి సాధించిందని కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా చెప్పారు.
3. ఎల్‌నీనో ప్రభావం నుండి రైతులను రక్షించేందుకు జిల్లా స్థాయి కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు.
4. మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్టులో భాగంగా ప్రాధాన్యత కలిగిన ప్రాంతాల అభివృద్ధి కోసం ప్రభుత్వం 7 వేల 345 కోట్ల రూపాయలను మంజూరు చే స్తూ అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది.

**CM-SOALR MODULE:**

2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. షాబాద్ మండలం , సీతారాంపురంలో నెక్స్ట్-జెన్ సోలార్ మాడ్యూల్ యూనిట్‌ను ముఖ్యమంత్రి ఈరోజు ప్రారంభించారు. అనంతరం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... రాష్ట్రంలో ఏటా లక్షా 10 వేల మంది ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లు వస్తున్నారని, యువతకు ఉపాధి నైపుణ్యాలు పెంపొందించేందుకు స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేసినట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. పారిశ్రామిక వృద్ధి కోసం స్థానిక ప్రజలు చేసిన త్యాగాలను అభినందిస్తూ...

బైట్ ... రేవంత్ రెడ్డి, ముఖ్యమంత్రి

హైదరాబాద్‌లో కాలుష్యాన్ని నివారించేందుకు పరిశ్రమలను ఔటర్ రింగ్ రోడ్ వెలుపలికి తరలిస్తామని ముఖ్యమంత్రి తెలిపారు.

**DESK**

**గవర్నర్**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న అభివృద్ధి , సంక్షేమ పథకాలను మరింత సమర్థవంతంగా అమలు చేసి , వాటి ప్రయోజనాలు చివరి లబ్ధిదారుని వరకు చేరేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా సూచించారు. హనుమకొండ, వరంగల్ జిల్లాల అధికారులతో గవర్నర్ ఈరోజు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ...

బైట్ ... గవర్నర్

పిటిసి, వరంగల్

**జేపీ నడ్డా**

యాదాద్రి భువనగిరి జిల్లా , బీబీనగర్ ఎయిమ్స్ ను దేశంలోనే అత్యుత్తమ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ గా అభివృద్ధి చేయడానికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని కేంద్ర ఆరోగ్య శాఖ శాఖ మంత్రి జేపీ నడ్డా తెలిపారు. ఈరోజు బీబీనగర్ ఎయిమ్స్ లో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డితో కలిసి సమీక్ష నిర్వహించి , నిర్మాణ పనులను పరిశీలించారు. వెయ్యి కోట్ల వ్యయంతో నిర్మాణం కొనసాగుతున్న ఎయిమ్స్ లో 87 శాతం పనులు పూర్తయ్యాయని , ప్రస్తుతం 24 విభాగాలు పని చేస్తున్నాయని తెలిపారు. రోజుకు సుమారు 1,800 మంది ఓపీ రోగులకు సేవలు అందుతున్నాయని, టెలీమెడిసిన్, పరిశోధన, వైద్య శిబిరాల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని చెప్పారు. 2014 తర్వాత దేశంలో కొత్తగా 23 ఎయిమ్స్ ల ఏర్పాటుకు శ్రీకారం చుట్టడం ద్వారా దేశీయ ఆరోగ్య రంగం విప్లవాత్మక పురోగతి సాధించిందని అన్నారు.

బైట్ ... జేపీ నడ్డా

**పీటీసీ, యాదాద్రి భువనగిరి**

**KISHAN SINGARENI:**

తాడిచెర్ల బొగ్గు గనిని సింగరేణి కాలరీస్ సంస్థకు కేటాయిస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న అనంతరం , కేంద్ర బొగ్గు , గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి మొదటిసారిగా హైదరాబాద్‌కు విచ్చేసిన సందర్భంగా ఆయనకు ఘన స్వాగతం లభించింది. తాడిచెర్ల బొగ్గు గనిని సింగరేణికి కేటాయించడం ద్వారా వేలాది మంది కార్మికులకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని, సంస్థ ఆర్థికంగా పుంజుకుంటుందని కార్మికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. . సింగరేణి సంస్థను బలోపేతం చేయడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని, కార్మికుల సంక్షేమానికి తాము కట్టుబడి ఉన్నామని పునరుద్ఘాటించారు.

**DESK**

**BHATTI-MELA:**

రైతు సంక్షేమం, వ్యవసాయ అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఖమ్మం జిల్లాలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి నిర్వహించిన మెగా రైతు మేళాలో ఆయన పాల్గొన్నారు. అనంతరం భట్టి మాట్లాడుతూ... తమ ప్రభుత్వం సాగునీరు, ధాన్యం కొనుగోలు, యాంత్రీకరణ కోసం వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసిందని గుర్తు చేశారు. తమది మాటల ప్రభుత్వం కాద ని, చేతల ప్రభుత్వమని పేర్కొంటూ.. రైతు ల కొరకు చేపట్టిన పలుకార్యక్రమాలపై పూర్తి వివరాలు ఇచ్చేందుకు తాము సిద్ధమని చెప్పారు.

**DESK**

**KAVITHA:**

తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఈ రోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ... తనను HMS గౌరవ అధ్యక్షురాలిగా

నియమించినందుకు కార్మిక నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. సింగరేణి కార్మికుల సంక్షేమం, డిపెండెంట్ ఉద్యోగాలు , మెడికల్ బోర్డు నిర్వహణ వంటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో నిరాహార దీక్షలు చేపడతామని హెచ్చరించారు. కార్మికులకు రావలసిన పెండింగ్ బకాయిలను కార్మిక సంఘాల ఎన్నికల లోపే చెల్లించాలని డిమాండ్ చేశారు.

పిటిసి, భద్రాద్రీ కొత్తగూడెం

**UTTAM:**

ఎల్‌నీనో సవాళ్లను ఎదుర్కొనేందుకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా సిద్ధంగా ఉందని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. సచివాలయంలో మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, తుమ్మల నాగేశ్వరరావు, అధికారులతో కలిసి ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఎల్‌నీనో ప్రభావానికి అనుగుణంగా జిల్లా కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని కలెక్టర్లను ఆదేశించారు. వాతావరణ, వ్యవసాయ, నీటిపారుదల శాఖల సమన్వయంతో వర్షపాతం, నీటి లభ్యత ఆధారంగా ప్రత్యామ్నాయ పంటలపై గ్రామసభల ద్వారా రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. రిజర్వాయర్లలో నీటి నిల్వలను శాస్త్రీయంగా నిర్వహిస్తూ, సాగుకు అవసరమైన ఎరువులను సమృద్ధిగా అందుబాటులో ఉంచాలన్నారు. రైతులు ఎలాంటి వదంతులు నమ్మవద్దని, అధికారుల సూచనలు మాత్రమే తీసుకోవాలని అన్నారు.

**DESK**

సీతక్క

గ్రామాలు దేశానికి పట్టుకొమ్మలని, గ్రామాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలంటే సర్పంచ్ లు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు కృషి చేయాలని మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. సమగ్ర గ్రామాభివృద్ధి, నూతన విబిజి రామ్ జీ చట్టంపై సర్పంచ్ లు, కార్యదర్శులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ…

బైట్ … సీతక్క, మంత్రి

పిటిసి, ములుగు

**MUSI:**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్టు పనులకు సంబంధించి తొలి అడుగు వేసింది. ఈ ప్రాజెక్టు పరిధిలోని అత్యంత ప్రాధాన్యత కలిగిన ప్రాంతాలైన జోన్-1A - జోన్-1B పరిధిలో వివిధ అభివృద్ధి పనులను చేపట్టేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం నిధులను మంజూరు చేసింది. ఈ రెండు జోన్ల పరిధిలో అభివృద్ధి పనుల కోసం పురపాలక శాఖ 7 వేల 345 కోట్లకు పైగా నిధులకు పరిపాలనా అనుమతులు మంజూరు చేసింది. ఈ బడ్జెట్ లో భూ సేకరణ వ్యవయాన్ని మినహాయించారు.

**DESK**

**CS-MUSI:**

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు ఈరోజు మూసీ నదీ తీర ప్రాంత అభివృద్ధి ప్రాజెక్టు మొదటి విడత పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి , పురోగతిపై సమీక్ష నిర్వహించారు. పర్యటనలో భాగంగా ఉస్మాన్‌సాగర్ , నార్సింగి STP పరిసరాలు, గాంధీ సరోవర్ ప్రాజెక్టు భూములను సందర్శించా రు. వరద నివారణ చర్యలు , మురుగునీటి శుద్ధి ప్రక్రియల అనుసంధానం, భూ అభివృద్ధి , మౌలిక వసతుల ప్రణాళికలపై ప్రధానంగా సమీక్షించారు. మూసా, ఈసా నదుల మధ్య ప్రాంతం నుండి గాంధీ సరోవర్ సంగమం వరకు మెరుగైన అనుసంధానం, స్థిరమైన పట్టణాభివృద్ధి కోసం ప్రత్యేక మాస్టర్ ప్లాన్ రూపొందించాలని అధికారులకు సూచించారు.

**DESK**

**ESI DISPENSARY:**

పారిశ్రామిక కార్మికులకు నాణ్యమైన , ఉచిత వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రులు గడ్డం వివేక్ వెంకటస్వామి , దామోదర్ రాజనర్సింహ తెలిపారు. సంగారెడ్డి జిల్లా కేంద్రంలో నూతన ఈఎస్ఐ డిస్పెన్సరీని జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్‌తో కలిసి

ప్రారంభించారు. బుర్దిపాడు , నారాయణఖేడ్ లలో 47 కోట్ల రూపాయల తో నిర్మించే ఏటీసీ భవనాలకు భూమి పూజ చేశారు.

**PTC, SR**

**JUPALLY:**

రైతులకు భరోసా కల్పిస్తూ , పోడు, వ్యవసాయ భూ సమస్యలను వేగంగా పరిష్కరించాలని పర్యాటక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సూచించారు. వివిధ మండలాల రైతులు ఎన్నో ఏళ్లుగా ఎదుర్కొంటున్న భూ సమస్యలపై సోమశిలలో జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్‌తో కలిసి ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో అటవీ, రెవెన్యూ అధికారులతో కలిసి ఒక్కో గ్రామానికి చెందిన రైతుల సమస్యలను మంత్రి స్వయంగా విన్నారు. సమస్యల జాప్యానికి గల కారణాలను అడిగి తెలుసుకుంటూ , రైతుల సమక్షంలోనే అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

**NKL**

**COMMITTEE:**

హైదరాబాద్, అమరవీరుల స్మారక చిహ్నంలో తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ సమావేశం జరిగింది. కమిటీ చైర్మన్ డాక్టర్ కె. కేశవరావు , సభ్యులు ప్రొఫెసర్ ఎమ్. కోదండరామ్, అద్దంకి దయాకర్ , తదితరులు క్షేత్రస్థాయి ప్రతినిధులతో చర్చించారు. ఈ సమావేశానికి 1969 నాటి ఉద్యమకారులు, వివిధ ప్రజా సంఘాలు, కుల, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు హాజరయ్యారు. ఉద్యమకారులకు అధికారిక ప్రభుత్వ గుర్తింపు పత్రాలు , 250 గజాల నివాస స్థలం, ఉచిత వైద్యం కోసం ప్రత్యేక హెల్త్ కార్డులు, నెలవారీ పెన్షన్ అందించాలని ప్రతినిధులు ప్రధానంగా విజ్ఞప్తి చేశారు.

**DESK**

**PM-AUS:** Prime Ministers Narendra Modi and Anthony Albanese held the 3rd Australia-India Annual Leaders' Summit in Melbourne, driving a transformative "step change" in bilateral ties. To secure the Indo-Pacific, they signed a landmark Joint Declaration on Defence and Security Cooperation and launched a Maritime Security Collaboration Roadmap. Economically, both nations committed to fast-tracking a Comprehensive Economic Cooperation Agreement (CECA) and a Bilateral Investment Treaty. A major energy breakthrough was achieved with an agreement unlocking long-term Australian uranium exports for India's clean energy transition, alongside a Renewable Energy Partnership. Furthermore, technology cooperation was strengthened through critical minerals and cyber partnerships, while educational ties expanded with new Australian university campuses in India. Both leaders celebrated the thriving Indian diaspora as the core of this enduring partnership. NSD 12

**WEATHER:** The Southwest Monsoon has covered the entire country today. The monsoon has further advanced into the remaining parts of Rajasthan, Haryana, Punjab, and the North Arabian Sea.Talking exclusively to Akashvani News, Senior Scientist at IMD, Dr. Naresh Kumar has said that in the last few days moderate to heavy rainfall is continuing in Delhi NCR, Uttar Pradesh and Uttrakhand. He said, Orange alert for moderate to heavy rainfall has been issued in Delhi NCR for the day. NSD6

**PIYUSH GOYAL:** The World Intangible Investment Report 2026, launched by WIPO and Luiss Business School, highlights India's emergence as a global innovation powerhouse. Union Minister Piyush Goyal noted that India recorded the fastest growth in intangible investments—such as software, R&D, and intellectual property—among the world's 15 largest economies, reaching 78.2 billion dollars in 2023. Driven by young innovators and sustained government reforms, India continues to strengthen its knowledge-driven economy and digital startup ecosystem. NSD 7



**CM-SOLAR MODULE:** Chief Minister Revanth Reddy stated that Telangana aims to become a 3 trillion-dollar economy by 2047 while inaugurating India's Next-Gen Solar Module Unit in Sitarampur, Shabad mandal. He highlighted the establishment of a Skills University to enhance youth employability, aligning with

the 1.10 lakh engineering graduates entering the workforce annually. Acknowledging the locals' sacrifices for industrial growth, he announced plans to relocate industries outside the Outer Ring Road (ORR) to tackle pollution in Hyderabad. Furthermore, the government intends to set up dedicated manufacturing zones within the peri-urban region to foster sustainable development. DESK 8

**BHATTI-MELA:** Deputy Chief Minister Bhatti Vikramarka stated that farmer welfare and agricultural development are the core objectives of the Congress government. Speaking at a Mega Rythu Mela in Khammam district alongside Minister Thummala Nageswara Rao, he emphasized that the government has spent thousands of crores on irrigation, grain procurement, and mechanization. He asserted that theirs is a government of action, not mere words, and expressed readiness to provide a detailed account of their farmer-centric initiatives. DESK7

**KAVITHA:** Telangana Rakshana Sena President Kalvakuntla Kavitha pledged her support for Singareni workers during her visit to the Kothagudem area. Expressing gratitude to HMS leaders for appointing her as honorary president, she demanded the government maintain the dependent job policy and issue immediate orders for regular medical boards to clear pending applications, warning of an indefinite hunger strike otherwise. She also urged the resolution of pending dues and contract workers' issues before the union elections. DESK 7

**MUSI:** The Telangana government has initiated the Musi river rejuvenation project by granting administrative sanctions of ₹7,345.12 crores for development works in priority stretches, specifically Zone-1A and Zone-1B. Issued by the Municipal Administration and Urban Development Department, this budget excludes land acquisition costs. The developmental works will cover the stretches from Himayatsagar to Bapu Ghat under Zone-1A, and from Osmansagar to Bapu Ghat under Zone-1B. DESK 7



**CS-MUSI:** The Chief Secretary of Telangana inspected Phase-I of the Musi Riverfront Development Project, covering Osmansagar, the Narsingi STP site, and Gandhi Sarovar. Reviewing flood mitigation, sewage integration, and infrastructure planning with senior officials, he emphasized ecological sustainability and scientific planning. He also advised creating a separate masterplan for the Musa-Eesa river confluence area to ensure sustainable urban growth. DESK 6

**KISHAN – SINGARENI:** Union Minister G. Kishan Reddy received a grand welcome at Hyderabad's Rajiv Gandhi International Airport upon his first visit after the Centre allocated the Tadicherla coal mine to Singareni Collieries. BJP leaders, workers, and Singareni laborers expressed gratitude, highlighting improved employment opportunities. Reaffirming the Centre's commitment to worker welfare, the Minister emphasized strengthening Singareni and boosting Telangana's coal sector. DESK 7

**UTTAM:** Irrigation and Civil Supplies Minister Uttam Kumar Reddy chaired a high-level review meeting on the El Niño effect, alongside IT Minister Sridhar Babu and Agriculture Minister Thummala Nageswara Rao. Assuring farmers that the government is fully prepared, the Minister directed officials to implement district-specific action plans. He emphasized creating awareness about alternative crops through gram sabhas based on water availability, maintaining adequate fertilizer stocks, and providing scientific guidance. Reaffirming the government's commitment to farmer welfare, he urged citizens to rely only on official advisories. Sanagreddy . DESK 8

**SIRCILLA:** Pratapa Naveen has assumed charge as the Deputy Executive Officer of Sri Rajarajeswara Swamy Temple in Vemulawada, Rajanna Sircilla district. Transferred from Yadagirigutta Lakshmi Narasimhaswamy Temple by the Endowment Department Commissioner, he took charge under EO Ramadevi's orders. Before taking office, he offered special prayers to the deity, receiving Vedic blessings and temple honours from the priests. PTC/RS 6



**PEDDAPALLI:** Peddapalli District Collector Koya Sriharsha directed officials to formulate comprehensive Gram Panchayat development plans tailored to rural needs. Speaking at a training session for Sarpanches and secretaries, he emphasized identifying local natural resources and revenue streams to achieve financial independence. He also urged executing sanitation drives on a war footing and promoting waste segregation at source to reduce plastic usage. PTC/PP 6

**COMMITTEE:** The Telangana Activists Identification Committee, led by Chairman Dr. K. Keshava Rao and members including Professor M. Kodandaram, held a review meeting with various associations at the Amara Deepam in Hyderabad. Representatives from the 1969 Telangana movement, alongside public, caste, and employee unions, submitted proposals demanding official government

recognition, 250-square-yard housing plots, free health cards, and monthly pensions. The committee assured attendees that their feedback would be carefully recorded to draft a comprehensive report, which will soon be submitted to Chief Minister A. Revanth Reddy. DESK 9

**ESI DISPENSARY:** State Ministers Gaddam Vivek Venkataswamy and Damodar Raja Narasimha inaugurated a new ESI dispensary in Sangareddy to provide accessible, free healthcare for industrial workers. Accompanied by Zaheerabad MP Suresh Shetkar, they also laid the foundation stone for ATC buildings in Burdipad and Narayankhed. Minister Vivek noted that the state has requested 100-bed ESI hospitals for Shamshabad, Ramagundam, and Mahabubnagar. Furthermore, Minister Raja Narasimha highlighted a ₹200 crore upgrade to the Sangareddy Government Hospital, transforming it into a super-specialty hub with advanced departments and postgraduate seats. PTC/SR 9

**JUPALLY:** Tourism and Excise Minister Jupally Krishna Rao, along with District Collector Hemanth Keshav Patil, chaired a special review meeting in Somasila to resolve long-standing podu and agricultural land issues in Nagarkurnool district. Engaging directly with farmers and officials from the Forest and Revenue departments, the Minister evaluated pending cases across various mandals individually to identify bottlenecks like incomplete surveys or record discrepancies. He instructed the coordinated departments to expedite permanent solutions and provide immediate relief to the farming community. PTC/N.KL 8



**NADDA:** Union Minister for Health and Family Welfare J.P. Nadda said that revolutionary changes were being introduced in the country's healthcare sector under Prime Minister Narendra Modi's leadership. Speaking to the media after reviewing progress at Bibinagar AIIMS alongside Union Minister Kishan Reddy and other leaders, Nadda stated that the central government is committed to developing the institute into a premier 'Center of Excellence.' He revealed that 87 percent of the ₹1,000 crore project is complete, with 24 departments operational. The facility treats 1,800 outpatients daily, offers successful telemedicine services, and is running 128 research projects backed by ₹64 crore in funding. Highlighting national progress, Nadda noted that the Modi government initiated 23 new AIIMS projects post-2014, significantly expanding healthcare across India. PTC/YB 11

**HEADLINES**

1. Prime Minister Narendra Modi and Albanese Sign Landmark Joint Defense Declaration in Melbourne to Secure Indo-Pacific

2. Chief Minister Revanth Reddy Sets 2047 Economic Vision for Telangana while Inaugurating Next-Gen Solar Unit
3. Union Minister J.P. Nadda Highlights Revolutionary Progress in India's Healthcare Under PM Modi at AIIMS Bibi Nagar
4. Minister Uttam Kumar Reddy Directs District-Level Action Plans to Protect Farmers Against El Niño Effect
5. Telangana Government Sanctions ₹7,345 Crore for Priority Stretches of Musi River Rejuvenation Project

**ORDER**

PM AUS – CM SOLAR MODULE – NADDA – BHATTI MELA - KISHAN SINGARENI – KAVITHA

**BREAK**

UTTAM – MUSI – CS MUSI – ESI DISPENSARY – JUPALLY – PEDDAPALLI – SIRCILLA – COMMITTEE - PIYUSH GOYAL – WEATHER – OTHER ITEMS IF ANY..